www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 12 జూన్ 2025

నాణ్యమైన భోజనం అందించాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - పెనుమంట్ర

పాఠశాల, హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం అందించే సన్నబియ్యంతో వండిన నాణ్యమైన భోజనం అందించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ముందుగా మార్టేరు ఎస్‌విజి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వంట గదిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పాత బియ్యం బస్తాలు, కొత్తగా వచ్చిన సన్న బియ్యం బస్తాలు విడిగా ఎత్తైన ప్రదేశంలో ఉంచాలని ఉపాధ్యాయులకు, వంట సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. హైస్కూల్‌లోని వంట గది అపరి శుభ్రంగా ఉండడం పట్ల జెసి అసహనం వ్యక్తం చేశారు. వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించారు. జెసి వెంట తహశీల్దార్ వై.రవికుమార్, ఎంఇఒ - 2 ఉంగరాల నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బడికి వేళాయె

- నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం
- రెండు జిల్లాల్లో పాఠశాల విద్యార్థులు దాదాపు 5.52 లక్షలు
- ఫీజులు, పుస్తకాల అధిక ధరలతో విద్యార్థుల తల్లిదండ్రులు విలవిల
- 9 రకాల స్కూళ్ల ఏర్పాటుతో మరింత గందరగోళం

ప్రజాశక్తి - భీమవరం

వేసవి సెలవులు ముగిశాయి. గురువారం బడిగంట మోగింది. దీంతో విద్యార్థులంతా బడిబాట పట్టారు. ఎండల తీవ్రత తగ్గడంతో పెద్దగా ఇబ్బంది లేని పరిస్థితి ఉంది. రెండు జిల్లాల్లో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు దాదాపు 4 వేలకుపైగా ఉన్నాయి. వీటిలో పశ్చిమగోదావరి జిల్లాలో 244 మోడల్ ప్రయిమరీ, 27 యుపి పాఠశాలలు, 186 ఫౌండేషన్ పాఠశాలలు, 730 బేసిక్ పాఠశాలలు, 244 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు, 34 ఉన్నత పాఠశాలలు, 233 హైస్కూళ్లు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. ఏలూరు జిల్లాలో 1428 ప్రభుత్వ పాఠశాలలు, సుమారు 500కుపైగా ప్రయివేటు పాఠశాలలు మొత్తంగా రెండు వేలకుపైగా పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో సుమారు 5.52 లక్షల మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు. అధికారికంగా ఈ నెల 12 నుంచి పాఠశాలలు తెరుస్తున్నప్పటికీ ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తరగతులను ప్రారంభించాయి. ఎల్‌కెజికి సైతం రూ.20 నుంచి రూ.25 వేల ఫీజు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. యూనిఫాం, పుస్తకాల పేరుతో జరుగుతున్న దోపిడీ గురించి ఎంత చెప్పినా తక్కువే. దీంతో ప్రయివేటు పాఠశాలల్లో పిల్లలను చదివించే విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు పెనుభారంగా మారాయి. ప్రయివేటు పాఠశాలలన్నా ప్రభుత్వ ఆజమాయిషీ లేకుండాపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు దాదాపు మూడు లక్షలకుపైగా ఉన్నారు. వీరంతా గురువారం నుంచి స్కూళ్లకు వెళ్లనున్నారు. సుమారు 4,85,291 పాఠ్యపుస్తకాలు పశ్చిమగోదావరి జిల్లాకు చేరుకున్నాయి. వీటితోపాటు విద్యా సామగ్రి కూడా అందుబాటులో ఉన్నట్లు, మిగిలిన పుస్తకాలు, విద్యా సామగ్రి త్వరలో రానున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అవి ఎప్పటికి అందిస్తారో వేచిచూడాలి.

నూతన విద్యావిధానం పేరుతో గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసింది. దీంతో పదేళ్లలోపు విద్యార్థులు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న హైస్కూళ్లకు వెళ్లలేని పరిస్థితి వచ్చింది. దీంతో ఏజెన్సీ వంటి ప్రాంతాల్లో విద్యార్థులు చదువుకు దూరమైన పరిస్థితి. మైదాన ప్రాంతాల్లో అంతదూరం రోజు పిల్లలను పంపించలేక ఇంటి దగ్గరకు బస్సు వస్తుందని చాలా మంది ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించారు. ఇది ప్రభుత్వ విద్యకు శరాఘాతంగా మారింది. దీనిపై అప్పట్లో ఎన్ని విమర్శలు వచ్చినా అప్పటి వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. అయితే విద్యా విధానంలో సంస్కరణలు తీసుకొస్తామని గొప్పగా చెప్పి అధికారం చేపట్టిన కూటమి గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వం 117 జిఒ తీసుకొచ్చినప్పుడు ప్రాథమిక పాఠశాలలు, యుపి పాఠశాలలు, హైస్కూళ్లు వంటి మూడు రకాల పాఠశాలలు ఉండేవి. వీటితోపాటు ప్రభుత్వం ప్లస్ 2 తీసుకొచ్చి దాన్ని 12వ తరగతి వరకు పెట్టింది. ఈ ప్రభుత్వం మోడల్ ప్రయిమరీ స్కూల్, ఫౌండేషన్ స్కూల్, బేసిక్ స్కూల్, ప్లస్ హైస్కూల్ అని ఇలా 9 రకాల స్కూళ్లను తీసుకొచ్చి విద్యారంగంలో గందరగోళాన్ని సృష్టించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యారంగం మరింత సంక్షోభంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది.

ఇదిలా ఉంటే ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచింది. 21,531 మంది పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరవ్వగా 17,695 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1500 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. ప్రభుత్వం షైనింగ్ స్టార్ పేరిట 119 మంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్, రూ.20 వేల చొప్పున ఆర్థిక సహకారం ఇచ్చేలా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఏలూరు జిల్లాలోనూ ఆ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అందించారు.

కన్పించని పాఠశాలల అభివృద్ధి జాడ

గత ప్రభుత్వం నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటివి చేపట్టింది. మొదటి దశ నాడు-నేడు పనులు విజయవంతంగానే సాగాయి. రెండో దశ పనుల్లో మాత్రం సరిగ్గా ముందుకు సాగలేదు. దీంతో రెండో దశ నాడు-నేడు పనులు మాత్రం అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో గత ప్రభుత్వం చేపట్టిన పనులన్నీ మరుగున పడ్డాయి. మన ఊరు-మనబడిలో భాగంగా పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి ఏడాదవుతున్నా ఇప్పటి వరకు తట్ట మట్టి కూడా వేయలేదు. దీంతో పాఠశాలల అభివృద్ధికి బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే దుస్థితి ఏర్పడింది.

ఏడాదైనా పరిహా(రం)సమే..!

- గతేడాది జులైలో పెద్దఎత్తున వరదలు
- పశ్చిమలో 12,957 ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టం
- రెండు జిల్లాల్లో రూ.11కోట్లు నష్టపరిహారం ఇవ్వాలని తేల్చిన అధికారులు
- సెప్టెంబర్‌లో వర్షాలు, వరదలకు దెబ్బతిన్న పంటలకే పరిహారం అందజేత
- ఏడాదవుతున్నా రైతులకు అందని జులై ప్రకృతి విపత్తు పరిహారం

ఏడాదిలో కూటమి అడుగులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి ఏడాదైంది. ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం మాత్రం ఇంకా రైతులకు అందని దుస్థితి నెలకొంది. దీంతో రైతులు పంటల పరిహారం కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం 2024 జూన్ 12న కొలువుదీరింది. ఏడాది పాలన పూర్తయ్యింది. ఈ కాలంలో ప్రకృతి వైపరీత్యాలకు జులై, సెప్టెంబర్‌లో పంటలు దెబ్బతినగా సెప్టెంబర్‌లో దెబ్బతిన్న పంటలకు మాత్రమే పరిహారం అందించి జులైలో దెబ్బతిన్న పంటల పరిహారం నేటికీ ఇవ్వని దుస్థితి నెలకొంది. దాదాపు ఏడాది గడుస్తున్నా దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వకపోవడంపై రైతుల్లో తీవ్రమైన చర్చ సాగుతోంది. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న కూటమి సర్కార్ అన్నదాత పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందనే విమర్శలు విన్పిస్తున్నాయి. గతేడాది జులై మొదటి వారంలో భారీఎత్తున వరదలు ముంచెత్తాయి. దీంతో రైతులు పెద్దఎత్తున పంట నష్టపోయారు. నిబంధనల పేరుతో 33 శాతానికిపైగా దెబ్బతిన్న పంటలనే పరిగణనలోకి తీసుకుని పంటనష్టం అంచనాలు తయారు చేశారు. జులైలో వచ్చిన వరదలకు పశ్చిమగోదావరి జిల్లాలో 12,957 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఎకరాకు రూ.పది వేలు చొప్పున రైతులకు రూ.పది కోట్లు నష్టపరిహారం అందించాలని అధికారులు తేల్చారు. ఏలూరు జిల్లాలో పెదవాగుకు గండిపడి వేలేరుపాడు మండలంలో పెద్దఎత్తున పంటనష్టం జరిగింది. పొలాల్లో ఇసుక మేటలు పేరుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. నిబంధనల పేరుతో కోతలు విధించి 350 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు తేల్చారు. దాదాపు రూ.కోటి వరకూ రైతులకు పంట నష్టపరిహారం అందించాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. రెండు జిల్లాల్లో పంట నష్టపరిహారం కింద రూ.11 కోట్లు అందించాల్సిందిగా ప్రభుత్వానికి అధికారులు నివేదికలు సమర్పించారు. ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించలేదు. తర్వాత ఆగస్టు నెలలో సైతం జిల్లాలో పెద్దఎత్తున భారీ వర్షాలు ముంచెత్తాయి. దీంతో 32 వేల ఎకరాల్లో నాట్లు వేసిన పొలాలు మునిగిపోగా, 1600 ఎకరాల్లో నారుమడులు పనికిరాకుండా పోయాయి. వరద నీరు తగ్గిన తర్వాత నిబంధనల పేరుతో పరిహారం రాదని తేల్చి రైతులకు అన్యాయం చేశారు. తర్వాత సెప్టెంబర్‌లో పెద్దఎత్తున పంటనష్టం వాటిల్లింది. దానికి సంబంధించిన పరిహారం మాత్రం వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ముందుగా జులైలో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం మాత్రం ఇప్పటికీ ఇవ్వలేదు. ఇస్తారా.. లేక ఇక ఇవ్వరా అనే అనుమానాలు రైతుల్లో నెలకొన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం వెంటనే అందించాలని రైతులు కోరుతున్నారు.

మామిడి, కోకో రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి

గడిచిన మే నెలలో విరుచుకుపడిన ఈదురుగాలులకు మామిడి పెద్దఎత్తున రాలిపోయింది. రాలిన పంటకు మార్కెట్లో కనీస ధర కూడా రైతులకు రాలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకుండా పోయింది. మామిడి ధర టన్ను రూ.13 వేల నుంచి రూ.ఏడు వేలకు పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వకుండా కోకో కంపెనీలు రైతులను ఇబ్బందులకు గురిచేసినా ప్రభుత్వ స్పందన సరిగా లేకుండా పోయింది. కోకో రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్ముకున్నాక సమావేశాలు పెట్టి అంతర్జాతీయ మార్కెట్ ధర కాకుండా కిలో రూ.500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. మామిడి పంటను సైతం రైతులు ఎక్కువశాతం విక్రయించిన తర్వాత చర్యలు చేపట్టింది. ప్రభుత్వం రైతుల సమస్యలపై సరైన సమయంలో స్పందించడం లేదని, రైతులు అయినకాడికి పంటను అమ్ముకున్న తర్వాత నామమాత్రపు చర్యలు చేపడుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

3ఎఫ్ ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సంఘాన్ని గెలిపించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఈ నెల 13న ఫుడ్‌ప్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ (3ఎఫ్) పరిశ్రమలో జరగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో స్టార్ గుర్తుకు ఓటు వేసి సిఐటియు అనుబంధ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ కార్మికులకు పిలుపునిచ్చారు. 3ఎఫ్ పరిశ్రమలో ఎన్నికల సందర్భంగా బుధవారం యూనియన్ గేటు సమావేశాలు తాడిపర్తి గణేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాలకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్, కార్యదర్శి పివి.ప్రతాప్, యూనియన్ గౌరవాధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు, కార్యదర్శి పెనుమాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను మార్పు చేయడం, హక్కులను రద్దు చేస్తూ, కార్మికుల మెడపై కత్తి పెడుతుంటే, దానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని సిఐటియు పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికలు అంటే సిఐటియు భయపడుతుందని ఎఫ్ఐటియు తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 3ఎఫ్ కార్మికులను మభ్యపెట్టి ఏదో విధంగా అక్రమ పద్ధతిలో గుర్తింపులోకి రావాలని ఎఫ్ఐటియు ప్రయత్నిస్తుందని, ఎఫ్ఐటియు చేసిన తప్పుడు విధానాలను 3ఎఫ్ కార్మికులు మరచిపోయారనుకోవద్దని సూచించారు. వారు చేసిన కార్మిక ద్రోహాలను సిఐటియు చేసినట్లుగా ప్రచారం చేస్తుండటం దారుణమన్నారు. 3ఎఫ్ ఇండస్ట్రీస్‌లో సిఐటియు గుర్తింపు యూనియన్‌గా వచ్చిన తర్వాత కార్మికులకు మంచి వేతన ఒప్పందం జరిగిందని వారు తెలిపారు. ఎఫ్ఐటియు 3ఎఫ్ కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందని, గతంలో అగ్రిమెంట్ కాలం మూడున్నర సంవత్సరాలు నుండి నాలుగున్నర సంవత్సరాలకు పెంచారని, మూడు సెలవులు తీసేశారని, అగ్రిమెంట్‌లో పెరిగిన వేతనాన్ని నాయకులు తమకు అనుకూలంగా పెంచేసుకోవడం, బోనస్ కోసం రాత్రి అంతా గేట్లు పట్టుకుని కాపలా కాయించడం, అగ్రిమెంట్‌లో పెరిగిన వేతనాన్ని బేసిక్‌లో కలుపకుండా అదర్ అలవెన్స్ పెట్టి కార్మికులకు నష్టం చేకూర్చిన గొప్ప చరిత్ర ఎఫ్ఐటియు సొంతమని విమర్శించారు. సిఐటియు గుర్తింపు యూనియన్‌గా వచ్చిన తర్వాత నాలుగున్నర సంవత్సరాల అగ్రిమెంట్ పీరియడ్‌ను నాలుగు సంవత్సరాలకు తగ్గించామని గుర్తు చేశారు. ఎఫ్ఐటియు 15 సంవత్సరాల చరిత్రలో పర్మినెంట్ అనేది లేకుండా చేసిందని, 12 సంవత్సరాల సర్వీస్ ఉన్న 53 మంది ట్రెయినీలను తీసివేసి వారి సర్వీసు కూడా తగ్గించేసి భద్రత లేకుండా ఉంటే సిఐటియు గుర్తింపులోకి వచ్చిన తర్వాత వారిని అందరినీ పర్మినెంట్ చేయించామని తెలిపారు. 53 మంది టెక్నికల్, 12 మంది బంటా కార్మికులు మొత్తం 65 మందిని పర్మినెంట్ చేసి ఫ్యాక్టరీలో పర్మినెంట్ విధానం ప్రారంభించిన గొప్ప చరిత్ర సిఐటియుదని స్పష్టం చేశారు. 3ఎఫ్ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో స్టార్ గుర్తుకు ఓటు వేసి కార్మికుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్న సిఐటియును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జవ్వాది శ్రీను, కరెడ్ల రామకృష్ణ, సత్తి కోదండ రామిరెడ్డి, బంకూరి నాగేశ్వరరావు, చిటికిన రాము, నరమాల కృష్ణ, గొర్రెల సతీష్‌కుమార్, దేశంశెట్టి సతీష్, పులిమంతుల రమణ, కుంచంగి నానాజీ, 3ఎఫ్ కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపాలన్

రక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారా పన్నుల వసూళ్లను ప్రారంభించాలని సూచించారు. అనుమతి లేని లేఅవుట్లలో నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి తాగునీరు, పన్ను వసూళ్లు, శానిటేషన్, లేఅవుట్లలో నిర్మాణాలు వంటి అంశాలపై సంబంధిత శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కాలువలకు నీరు విడుదలైన నేపథ్యంలో చెరువుల్లో నీరు నింపుకుని రక్షిత తాగునీరును ప్రజలకు సరఫరా చేయాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనధికార లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు మార్జిన్లు, కాలవ గట్లు ఆక్రమించుకుని చిన్న, చిన్న టెంపుల్స్ నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌ఛార్జి డిపిఒ వై.దోసిరెడ్డి, ఎంపిడిఒలు, పంచాయతీ సెక్రటరీలు, డిఎల్‌పిఒలు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కృషి

డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

ఉండి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్, ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. పాలకోడేరు కొత్తపేట, మంగయ్య చెరువు సమీపాన నూతనంగా రూ.16 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఇంజేటి మరియమ్మలక్ష్మీపతి, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కూనాది మురళీకృష్ణరాజు, టిడిపి మండలాధ్యక్షులు బాబు, నీటిసంఘం అధ్యక్షులు ఏడుకొండల రాజు, తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఒ రెడ్డియ్య, నాయకులు సూర్యనారాయణరాజు, కామన రాంబాబు, కమ్మిలి రాంబాబు, శ్రీనివాసరాజు, బాలాజీ వర్మ, నడిపూడి అప్పారావు, ఇల్లా పండు, నానాజీ, పంచాయతీరాజ్ ఎఇ విజయకుమార్‌రాజు, హౌసింగ్ ఎఇ నరసింహరావు, పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి పాల్గొన్నారు.

ఉండి: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. బుధవారం మండలంలోని చిలుకూరులో రూ.పది లక్షల ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో నిర్మించిన 135 మీటర్ల సీసీ రహదారిని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, రహదారులు, మురుగు నీరు పారుదల వసతి వంటి వాటిని మెరుగుపరచి సర్పంచులకు పంచాయతీలపై సర్వాధికారం కల్పించామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముదునూరి వెంకటసోమరాజు, పార్టీ గ్రామాధ్యక్షులు వేగేశ్న సత్యనారాయణరాజు, డిసి వైస్ ఛైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపుల సొమ్ము రూ.83.32 లక్షలు స్వాహా..!

ప్రజాశక్తి - వీరవాసరం

నందమూరు గరువులోని స్వయం సహాయక సంఘాల్లో వివిధ గ్రూపులకు చెందిన సొమ్ము మొత్తం రూ.83.32 లక్షలు దుర్వినియోగమైనట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఎపిఎం జ్యోతిరాణి తెలిపారు. ఆ గ్రామంలో 28 గ్రూపులకు చెందిన సొమ్ము దుర్వినియోగమైన సంగతి తెలిసిందే. గ్రామ సంఘాల పరిధిలో జరిగిన అవకతవకలపై విచారణ అధికారులు డిపిఎం కుసుమకుమారి, స్త్రీ నిధి ఎజిఎం రమణమ్మ స్థానిక మండల స్వయం సహాయక సంఘ కార్యాలయంలో బుధవారం విచారణ చేపట్టారు. విచారణ అనంతరం నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. రెండు గ్రామ సంఘాలకు బోడపాటి సత్యవాణి, పోతుల నాగజ్యోతి సిఎలుగా ఉన్నారు. సత్యవాణి రూ.39.70 లక్షలు దుర్వినియోగానికి పాల్పడగా, దీనిలో పొదుపు ఖాతాలో రూ.22 లక్షలు, స్త్రీ నిధి ఖాతాలో రూ.17.99 లక్షలుగా గుర్తించారు. నాగజ్యోతి రూ.43.62 లక్షలు దుర్వినియోగానికి పాల్పడగా పొదుపు ఖాతాలో రూ.25.63 లక్షలు, స్త్రీనిధి ఖాతాలో రు.17.99 లక్షలు దుర్వినియోగం జరిగిందని ఎపిఎం అన్నారు. అయితే సత్యవాణి నుండి రూ.18 లక్షలు రికవరీ చేసినట్లు తెలిపారు. గ్రూపు సభ్యులకు చెందిన సొమ్ము దుర్వినియోగం 2022 నుండి జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ఫోర్జరీ సంతకాలతో గ్రూపు ఖాతాల్లో ఉన్న సొమ్మును వేరే ఖాతాలకు సిఎలు మళ్లించినట్లుగా చెబుతున్నారు. దీనిలో బ్యాంకు అధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవాలేమిటనేది పూర్తిస్థాయి విచారణ అనంతరం తేలే అవకాశం ఉంది.

వీరవాసరంలో విచారణ చేస్తున్న డిపిఎం, ఎజిఎంలు

విద్యను వ్యాపారం చేయొద్దు

శ్రీచైతన్య, నారాయణ పాఠశాలల వద్ద ఎస్ఎఫ్ఐ నేతల నిరసన

ప్రజాశక్తి - భీమవరం

శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో పుస్తకాలను విక్రయిస్తూ వ్యాపారం చేయడం దారుణమని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.లక్ష్మణ్, బి.గణేష్ తెలిపారు. బుధవారం శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఎదుట పుస్తకాల విక్రయాలను అడ్డుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, గణేష్ మాట్లాడుతూ భీమవరం శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యాసంస్థలు దోపిడీయే పరమావధిగా వీటిని నెలకొల్పుతున్నారని విమర్శించారు. వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐగా విద్యా వ్యాపారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు తెరిచి వ్యాపారం చేస్తున్నా విద్యాశాఖ పట్టించుకోవడంలేదన్నారు. గుర్తింపు లేని విద్యాసంస్థల జాబితాను విడుదల చేయాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో రాబోవు రోజుల్లో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు గోవింద్, జ్యోతి, సింధు, కె.రోహిత్, సాయి, సతీష్, హేమంత్, ఎస్.హేమంత్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద పోస్టాఫీస్ రోడ్డులోని నారాయణ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా విద్యా సామగ్రి అమ్మడాన్ని నిరసిస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయన్నారు. యూనిఫామ్, పుస్తకాలు ఇతర సామగ్రి ఆ పాఠశాలలోనే కొనాలని ఒత్తిడి చేస్తూ, మూడు రెట్లు అధికంగా అమ్ముతూ వారి జేబులు గుల్ల చేస్తున్నాయని విమర్శించారు. విషయం తెలుసుకున్న విద్యాశాఖ అధికారి పిఎంకె. జ్యోతి పుస్తకాల గదిని సీజ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు నాగేంద్రబాబు, టి.రవిబాబు, మణికంఠ, గణేష్, సింధు పాల్గొన్నారు.

భీమవరం : ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగరాణి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కలిసి పనిచేద్దాం

కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

బాల కార్మిక వ్యవస్థ నిర్మూ లనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేద్దామని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండి చదువుకునేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం చౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన అవగాహనా ర్యాలీని కలెక్టర్ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 ఏళ్ల వయస్సులోపు ఉన్న బాలలచే దుకాణాలు, సంస్థలు, హోటళ్లు, పరిశ్రమలు, ఇళ్లలో ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి పని చేయించుకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. గత మూడేళ్లలో 2022 నుండి 2025 వరకు 93 మంది బాల కార్మికులను పని ప్రదేశాల నుండి విడుదల చేయించి విద్యాసంస్థల్లో చేర్పించామన్నారు. 31 సంస్థల యజమానులపై ప్రాసిక్యూషన్ ఫైల్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్‌పి వి.భీమారావు, జిల్లా కార్మిక శాఖాధికారి ఎ.లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు డి.లక్ష్మి, ఆర్.రాజేష్, ఆర్.శ్రీనివాసరావు, సత్య సుధామ, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఉద్యమ నేత లక్ష్మి మృతి

నివాళులర్పించిన సిపిఎం జిల్లా నాయకులు

ప్రజాశక్తి - యలమంచిలి

చించినాడ గ్రామం అరుంధతీపేటకు చెందిన సిపిఎం పోరాట నాయకుడు తెన్నేటి సంపతరావు సతీమణి మహిళా ఉద్యమ నాయకురాలు తెన్నేటి లక్ష్మి (73) బుధవారం అకాల మృతి చెందారు. ఆమెకు భర్త సంపతరావు, కుమారులు శివాజీ, స్టాలిన్ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మి మృతి వార్త తెలియగానే సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, సిపిఎం సీనియర్ నేత కేతా సూర్యారావు, జిల్లా నాయకులు కౌరు పెద్దిరాజు, కారుమంచి క్రాంతి బాబు, ముచ్చర్ల త్రిమూర్తులు, బాతిరెడ్డి జార్జి, మండల కార్యదర్శి కానేటి బాలరాజు తదితరులు లక్ష్మి భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ సిపిఎం పట్ల అంకిత భావంతో భర్తతో పాటు నేను సైతం అంటూ ఎర్ర జెండా పట్టుకొని జీవిత చరమాంకం వరకూ అనేక పోరాటాల్లో పాల్గొని తమతో పాటు తమ కుటుంబాన్ని కూడా అదే బాటలో నిలబెట్టిన కమ్యూనిస్టు కుటుంబాలు అరుదుగా ఉంటాయని అటువంటి కోవకు చెందిన లక్ష్మీ మృతి పార్టీకి, మహిళా ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. సిపిఎం సీనియర్ నేత కేతా సూర్యారావు మాట్లాడుతూ 1977-80 మధ్యకాలంలో చించినాడలో జరిగిన మహా పోరాటంలో లక్ష్మితో పాటు మహిళలు చూపించిన పోరాట పటిమ ఎంతో ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం అంతిమయాత్రలో జిల్లా నాయకులతో పాటు మండలంలోని వివిధ పార్టీ నాయకులు గ్రామంలోని వివిధ పేటలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై లక్ష్మికి అంతిమ వీడ్కోలు పలికారు.



తెన్నేటి లక్ష్మి భౌతికకాయంపై పార్టీ జెండా కప్పుతున్న గోపాలన్

లక్ష్మి (ఫైల్‌ఫొటో)

ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చేర్పించండి

ప్రజాశక్తి - ఆచంట

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సదుపాయాలతో నాణ్యమైన విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యా బోధన చేస్తున్నట్లు ఎంఇఒ-2 పి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆచంటలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలకూ మైక్ ప్రసారం ద్వారా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరుశాతం ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలలను నడిపిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా తాము కృషి చేస్తామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.కమల్నాథ్, సిబ్బంది యాతం గణపతి, భరత్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుడు మృతి

మొగల్తూరు:చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు ఉప్పుటేరులో మునిగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పేరుపాలెం నార్త్ పంచాయతీ నెల్లి పల్లవ పాలానికి చెందిన తిరుమాని రామకృష్ణ (37) మంగళవారం రాత్రి గ్రామంలోని ఉప్పుటేరులో చేపల వేటకు వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం వరకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించారు. రామకృష్ణ మృతదేహం ఉప్పుటేరులో లభ్యమైంది. రామకృష్ణ భార్య దుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ చింతపల్లి సత్యనారాయణ తెలిపారు.

సిహెచ్ అగ్రహారంలో ఏరువాక పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గణపవరం

మండలంలో సిహెచ్ అగ్రహారంలో ఏరువాక పనులను బుధవారం ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేసే సమయంలో వర్షాలు సవృద్ధిగా కురవాలని, రైతులు అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. ఎడిఎ మురళీకృష్ణ మాట్లాడుతూ వరిలో రసాయనిక ఎరువులు తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా నేల సారాన్ని కాపాడాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి జడ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 2.08 లక్షల ఎకరాల్లో రైతులు ఖరీఫ్ సాగు చేస్తున్నారని తెలిపారు. గణపవరం మండలంలో ఖరీఫ్‌లో 11,663 ఎకారాల్లో సాగుచేస్తున్నారని అన్నారు. ఖరీఫ్‌లో ఎంటియు 7029, ఎంటియు 1061, 1064, రకాలు అనుకూలంగా ఉంటాయన్నారు. మండల వ్యవసాయాధికారి ప్రసాద్ మాట్లాడారు. గ్రామ సర్పంచి చుక్కా అప్పారావు, కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

దేవలో భూ సర్వే పూర్తి

ప్రజాశక్తి - పెనుగొండ

దేవ గ్రామంలో భూ సర్వే పూర్తయ్యిందని డిప్యూటీ తహశీల్దార్ డి.రాజేష్ తెలిపారు. బుధవారం దేవ పంచాయతీ వద్ద గ్రామసభ సర్పంచి నెల్లూరు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ మాట్లాడుతూ సర్వేలో సందేహాలు, అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో పనిచేయాలి

ప్రజాశక్తి - నరసాపురం

రోగులకు, ఆస్పత్రి అభివృద్ధికి నూతన కమిటీ సేవా దృక్పథంతో పనిచేయాలని ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ అన్నారు. బుధవారం ఏరియా ఆస్పత్రిలో ఆస్పత్రి కమిటీ ప్రమాణస్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కమిటీ సభ్యులు మాదంశెట్టి కోటేశ్వరరావు, కాగిత వెంకటేశ్వరావు, సంకరపు వెంకటేశ్వరరావు, పోలిశెట్టి నళిని, సతీష్ కుమార్, రాజుబాబు, డాక్టర్ ప్రసాద్ చేత సూపరింటెండెంట్ సుప్రియ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నాయకర్ మాట్లాడుతూ త్వరలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం కొత్త కమిటీని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎంఎ షరీఫ్, పొత్తూరి రామరాజు, పోలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచి రాజు మృతి

రాజు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - వీరవాసరం

బాలేపల్లి మాజీ సర్పంచి చిక్కాల రాజు (58) మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. గత కొద్ది రోజులుగా భీమవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన వైసిపిలో కొనసాగుతూ దస్తావేజుల లేఖరిగా పని చేస్తున్నారు. ఆయన మృతి పట్ల శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మాజీ జెడ్‌పిటిసి మానుకొండ ప్రదీప్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, వైసిపి మండల అధ్యక్షుడు చవాకుల సత్యనారాయణ, మాజీ సర్పంచి వీరవల్లి రామకృష్ణ, మద్దాల అప్పారావు, బొంతు రమేష్, సర్పంచి చికిలే మంగతాయారు, పీతల సుబ్రహ్మణ్యం, నేతల జ్ఞానసుందరాజు సంతాపం తెలిపారు.

బాలలకు మంచి వాతావరణం కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

బాలల సంరక్షణ కేంద్రాల్లో బాలలకు పౌష్టికాహారం, ఆరోగ్య రక్షణ, మంచి వాతావరణం కల్పించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బాలల సంరక్షణ కేంద్రాల జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, పోలీస్ డిపార్టుమెంట్ డిసిపియు, సిబ్బంది కలిసి పనిచేయాలని తెలిపారు. లైసెన్సు పొందిన చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్ కూడా బాలలకు సంబంధించి పౌష్టిక ఆహారం, ఆరోగ్యం, రక్షణ మంచి వాతావరణం కల్పించాలన్నారు. డిసిపియు, సిబ్బంది లైసెన్సు పొందిన 12 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లను తరచూ సందర్శించాలన్నారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, బాలల సంక్షేమ సమితి సభ్యులు పి.వెంకటేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ యు.అహ్మద్ ఉన్నీసా పాల్గొన్నారు.

జగన్నాథపురం లేఅవుట్‌పై సమగ్ర విచారణ

పెనుమంత్ర:జగన్నాథపురం లేఅవుట్‌పై సమగ్ర విచారణ జరిపి నివేదికను త్వరితగతిన అందజేయాలని ఐదుగురు తహశీల్దార్ల విచారణ బృందాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మార్టేరు జగన్నాథపురం పుంత లేఅవుట్‌పై విచారణకు నియమించిన తహశీల్దార్ల బృందంతో ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమీక్షించారు. జెసి మాట్లాడుతూ గత ప్రభుత్వం 362 మంది లబ్ధిదారులకు పట్టాలిచ్చిందని, లబ్ధిదారుల్లో అర్హులు ఎవరు, అనర్హులు ఎవరు గుర్తించాలని అన్నారు. త్వరితగతిన సర్వే పూర్తి చేసి నివేదిక అందజేయాలన్నారు. సమావేశంలో తహశీల్దార్లు జి.అనిత, మహ్మద్ ఫాజిల్, కనకరాజు, ఎ.సత్యనారాయణ, వై.రవికుమార్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయి వేతనాలు విడుదల చేయాలి

భీమవరం టౌన్:రెండు నెలల ఉపాధి హామీ వేతన బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద బైఠాయిస్తామని సిఐటియు నాయకులు అన్నారు. గొల్లవానితిప్పలో పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి కార్మికులు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు మద్దతు ప్రకటించి మాట్లాడారు. వేతనాలు ఇవ్వకపోతే కలెక్టరేట్ ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

తణుకు:ఉపాధి హామీ పరిరక్షణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం చేసే ఉద్యమ పోరాటాలకు కూలీలందరూ అండగా నిలవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు కోరారు. ఉపాధి హామీ పర్యటనలో భాగంగా బుధవారం ఇరగవరం మండలం కె.కుముదవల్లి గ్రామంలో పనిచేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ కూలీలకు వేతన బకాయిలకు వడ్డీతో సహా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, వెంకట్రావు, సీతామహాలక్ష్మి, లక్ష్మీదుర్గ, సుబ్బాయమ్మ, రామచంద్రరావు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని..

విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - భీమవరం

స్కూల్ బస్సుల నిర్వహణలో నిబంధనలు పాటించిన విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్ కోరారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామహేశ్వరరావుకు ఎస్ఎఫ్ఐ బృందం బుధవారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రవాణాశాఖ నిబంధనలను వ్యతిరేకంగా విద్యాసంస్థలు బస్సులు, వ్యాన్లు నడుపుతున్నాయన్నారు. అలాగే ఫిట్‌నెస్ లేకుండా ఎక్కువ మంది విద్యార్థులను తరలిస్తున్న చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. చైతన్య, నారాయణ, భాష్యం అలాగే ఇతర విద్యాసంస్థలు నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నాయన్నారు. దీనిపై స్పందించిన జిల్లా రవాణాశాఖ అధికారి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ నేతలు హేమంత్ ఫణికుమార్ ఉన్నారు.

టిడ్కో ఇళ్లు ఇవ్వకుంటే ఆందోళన : సిపిఎం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఈ నెలాఖరులోపు టిడ్కో ఇళ్లు ఇవ్వాలని లేకుంటే జులై 4న తేదీన పెద్ద ఎత్తున లబ్ధిదారులను సమీకరించి ఆర్‌డిఒ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్‌డిఒ కార్యాలయం వద్ద టిడ్కో, జగనన్న ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు ఇంతవరకూ లబ్ధిదారులకు ఇవ్వకపోవడం అధికారులు, ప్రజాప్రతినిధుల చేతగానితనమని విమర్శించారు. అనేకసార్లు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేసినా పాలకులు, అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి టిడ్కో, జగనన్న ఇళ్లను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒకు, కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. సిపిఎం నాయకులు డి.కళ్యాణి, ఎం.వైకుంఠరావు మాట్లాడారు. సిపిఎం నాయకులు డి.త్రిమూర్తులు చల్లబోయిన వెంకటేశ్వరరావు, బొక్కా సత్యనారాయణ, డి.నాగు, కె.కృష్ణ ఆదినారాయణ, సాయమ్మ, రేణుక పాల్గొన్నారు.

మెదడు పనితీరు మెరుగుకు ఆసనాలు

భీమవరం టౌన్:పది ఆసనాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయని సిఎస్ఎన్ కళాశాల కార్యదర్శి చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బుధవారం సిఎస్ఎన్ కళాశాలలో యోగా దినోత్సవ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 17న సిఎస్ఎన్ కళాశాలలో జిల్లా అధికారుల పిలుపు మేరకు యోగ ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడారు. వడుపు గోపి, ఎమ్‌డి సలీం ఖాన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రక్త పోటుతో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం

గణపవరం:రక్త పోటు వల్ల గుండె సంబంధిత వ్యాధులతో పాటు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని గణపవరం పిహెచ్‌సి డాక్టర్ కిరణ్మయి అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక వైద్య సిబ్బంది గణపవరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ రక్తపోటు వల్ల శరీరంలో అవయవాలు చెడిపోయే అవకాశం ఉందన్నారు. రక్త పోటు రాకుండా ఏవిధంగా నియంత్రించుకోవాలో వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.ఓంకార్‌నాథ్, కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్‌బాబు, సిహెచ్‌వి.సత్యవతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అసభ్యకర వ్యాఖ్యలపై నిరసన

నరసాపురం:రాజధాని అమరావతి మహిళల్ని కించపరుస్తూ సాక్షి మీడియాలో జర్నలిస్టులు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఆందోళనలో ప్రభుత్వ విఫ్ నాయకర్, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు ఎంఎ షరీఫ్, టిడిపి ఇన్‌ఛార్జి రామరాజు, మత్యకార సహకార సంఘాల సమైఖ్య రాష్ట్రఛైర్మన్ కొల్లు పెద్దిరాజు పాల్గొన్నారు. జర్నలిస్టు కొమ్మినేని, కృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలన్నారు. జక్కం శ్రీమన్నారాయణ, మైలా వసంతరావు, శిరిగినీడి రాజ్యలక్ష్మి, కొప్పాడ రవి, వాతాడి ఉమా పాల్గొన్నారు

కిక్కిస బోదె ప్రక్షాళన పనుల సర్వే

ఉండి:వాంద్రంలో కిక్కిస బోదె ప్రక్షాళన పనుల్లో భాగంగా బుధవారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రేవు కార్తీక్ ఆధ్వర్యంలో అధికారులు సర్వే ప్రారంభించారు ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామ కృష్ణరాజు ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బందిగా మారిన కిక్కిస బోదె ప్రక్షాళన చేసేందుకు పనులు ప్రారంభించామన్నారు. ఇందులో భాగంగా గ్రామస్తులు ఆక్రమించిన బోదెను సర్వే చేయించి అవసరం మేరకు ఆక్రమణలను తొలగించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి ఎస్.చిన్నారావు, సహాయక సర్వేయర్లు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

పాలకొల్లు :పట్టణంలోని బ్రాడీపేట బైపాస్ రోడ్డులో రూరల్ పంచాయతీ పరిధిలోని ఆక్రమణలను పంచాయతీ అధికారులు, సిబ్బంది బుధవారం తొలగించారు. ఇటీవల దమయపత్రి డ్రెయిన్ బాగుచేయడంతో విలువైన భూములు బయటపడ్డాయి. దీంతో కొందరు షాపులు వేసుకుని ఆక్రమించారు. దీంతో పారిశుధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బందితో పంచాయతీ ఇఒ సత్యనారాయణ, రాంబాబు సారధ్యంలో సిబ్బంది ఆక్రమణలను తొలగించారు.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు, ప.గో.జిల్లా.

I.P.11/2024

Between:
శ్రీ రుద్రపాక రాజశేఖర్ ...పిటీషనర్
మరియు
శ్రీ బాదరవాడ పృధ్వీరాజు ...రెస్పాండెంట్ నెం.1

పిటిషనర్ తరపున దాఖలు చేసిన పబ్లికేషన్

To.
బాదరవాడ పృధ్వీరాజ్, S/o. లక్ష్మీనారాయణ కాళీ ప్రసాద్‌రాజు, R/o. జాస్తి గ్రూప్‌హైౌస్, శ్రియ టవర్స్, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, వల్లూరు, ఏలూరు, ఏలూరు జిల్లా.

ఈ పై నెంబరు పిటీషన్‌లో పిటిషనరు ది.25.09.2023న జరిగిన DOC No.7560 2వ రెస్పాండెంటుకు జరిపిన క్రయం రద్దు పరచవలసినదిగా కోర్టు వారిని కోరియున్నారు. కాని సదరు గ్రంథములో ఎన్ని పర్యాయములు నోటీసు బేటాలు దాఖలు చేసినను ఉద్దేశ్య పూర్వకముగా మీరు తీసుకొనుట లేదు. కావున రెస్పాండెంటు నెం.1 కు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు గ్రంథము నోటీసు నిమిత్తం **ది.25-06-2025** వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా కాని ప్లీడరు ద్వారా కాని హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలయును లేని యెడల మీ పరోక్షమున శ్రీకోర్టు వారు ఉత్తర్వులు జారి చేయునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

బి.వి.అప్పారావు, బి.కుమార్,
అడ్వకేట్స్, ఏలూరు.
తేది.11.06.2025 సెల్: 9440188346, 94938 98181
స్థలం : ఏలూరు.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు, ప.గో.జిల్లా.

I.P.12/2024

Between:
శ్రీ కోనకళ్ళ నాగ శ్రీ అనంత్ ...పిటీషనర్
మరియు
శ్రీ బాదరవాడ పృధ్వీరాజు ...రెస్పాండెంట్ నెం.1

పిటిషనర్ తరపున దాఖలు చేసిన పబ్లికేషన్

To.
బాదరవాడ పృధ్వీరాజ్, S/o. లక్ష్మీనారాయణ కాళీ ప్రసాద్‌రాజు, R/o. గుండుగొలను గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా.

ఈ పై నెంబరు పిటీషన్‌లో పిటిషనరు ది.25.09.2023న జరిగిన DOC No.7560 2వ రెస్పాండెంటుకు జరిపిన క్రయం రద్దు పరచవలసినదిగా కోర్టు వారిని కోరియున్నారు. కాని సదరు గ్రంథములో ఎన్ని పర్యాయములు నోటీసు బేటాలు దాఖలు చేసినను ఉద్దేశ్య పూర్వకముగా మీరు తీసుకొనుట లేదు. కావున రెస్పాండెంటు నెం.1 కు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు గ్రంథము నోటీసు నిమిత్తం **ది.25-06-2025** వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా కాని ప్లీడరు ద్వారా కాని హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలయును లేని యెడల మీ పరోక్షమున శ్రీకోర్టు వారు ఉత్తర్వులు జారి చేయునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

బి.వి.అప్పారావు, బి.కుమార్,
అడ్వకేట్స్, ఏలూరు.
తేది.11.06.2025 సెల్: 9440188346, 94938 98181
స్థలం : ఏలూరు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.02/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
BOPPUDI ESWARA RAO & Others ...Opponents

Notice to Opponents 3
Sangadala Nirmala, W/o. K. Ravi Prasad, W/as Sr. Assistent DEO Office, R/o. D.No. 8-11, Road No.5, Dwaraka Nagar, B.D. Colony, Tangellamudi, Eluru, Eluru District (Opponent No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.31/2021

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
RAYAPATI NAGA SIROMANI & Others ...Opponents

Notice to Opponents 3
Ananthaneni Venkata Ratna Kumar S/o. A. Satyanarayana, R/o. D.No. 1-143, Gudipadu Road, Naidu Gudem, Pedapadu Mandal, Eluru District. (Opponent No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.03/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
VUKKUM NAGA VENKATA SYAM PRASAD & Others ...Opponents

Notice to Opponents 3 & 6
Tirumalasetty Purna ChandraKumar S/o. Leela Madhava Ramu, R/o. D.No. 10-10, Gayatri Nagar, Near Brahmamgari Temple, Venkatapuram Panchayati, Eluru, Eluru District (Opponent No.3)
Saladi Anjaneya Prakash S/o. Subba Rao Gupta, Occ: Business, R/o. D.No. 6D-4-21, Southern Street, Eluru, Eluru District (Opponent No.6)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.56/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
BOPPUDI ESWARARAO & Others ...Opponents

Notice to Opponents 3 & 4
Sangadala Nirmala, W/o. K. Ravi Prasad, W/as Govt. Servent, R/o. D.No. 8-11, Road No.5, Dwaraka Nagar, B.D. Colony, Thangellamudi, Eluru, Eluru District. (Opponent No.3)
Potla Nicholas, S/o. P. Moges, R/o. D.No. 9-59, Jangam Street, Pulla, Bhimadolu Mandal. West Godavari District (Opponent No.4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.54/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
DHULIPUDI VENKATA SUBBARAO & Others ...Opponents

Notice to Opponents 4 & 5
Nalla Narayana, S/o. Limbaiah, R/o. Flat.No. E-3, Sangamitra Apartments, Komateswar, Nizamabad, Telangana State-503001 (Opponent No.4)
Dulipudi Venkata Ramarao, S/o. Ramesh, R/o. D.No. 21-22-14, Rice Colony, Ravvi Ammayya Nagar, Tenali,Guntur District. (Opponent No.5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.55/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
PARASA KISHORE BABU & Others ...Opponents

Notice to Opponents 2 & 3
Mandadi Durga Bhavani, W/o. P. Kishore Babu, R/o. D.No. 15-69, Near Tiruvuru Bus Stand, Pathapeta, Nuzvid, Eluru Dist - 521201 (Opponent No.2)
Mattaperthi Srinivas, S/o. M. Venkat Rao, W/s. FM-IV, Electrical department, R/o. D.No. 33-137/5, B. Colony, Near Sivalayam, Kondapalli, Ibrahimpatnam, N.T.R. Dist - 521228 (Opponent No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.56/2022

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
PARASA KISHORE BABU & Others ...Opponents

Notice to Opponents 2 & 5
Mandadi Durga Bhavani, W/o. P. Kishore Babu, W/as Govt. Servent, R/o. D.No. 15-69, Near Tiruvuru Bus Stand, Pathapeta, Nuzvid, Eluru Dist - 521201 (Opponent No.2)
Somisetti Veera Venkata Satya Naga Prasanna, W/o. B. Pullarao, W/as Govt. Teacher, R/o. D.No. 12-69, Gandhi nagar, Nuzvid, Eluru Dist - 521202 (Opponent No.5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.29/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. ...Disputant
AND
MADDIRALA RAVI & Others ...Opponents

Notice to Opponents 1, 3 & 6
Maddirala Ravi, S/o. M. Krishna Murthy, W/as Principal, R/o. D.No. 7-201, Near Bus Stand, Sivalayam Back side, Jangala peta, Nuzvid, Eluru District (Opponent No.1)
Pothuraju Venkata Sita Rani, W/o. Pamarthi Suman, R/o. D.No. 6-19, Annavaram Post, Annavaram Nuzvid Mandal, Eluru District (Opponent No.3)
Pamarthi Suman S/o. Satyanarayana, W/as Correspondent, R/o. D.No. 6-19, Main Road, Opp Bujjamma Hotel, Annavaram Post, Annavaram Nuzvid Mandal, Eluru District (Opponent No.6)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on **24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

భూములు లీజు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

శ్రీ రామేశ్వర & వేణుగోపాలస్వామి వారి టెంపుల్ - స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం
మంచిలి గ్రూప దేవాలయములు, అత్తిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, సెల్: 9963045762

లీజు హక్కు ఇచ్చు నిమిత్తం దేవాదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలం పాట, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయ చట్టం సెక్షన్ (821) ఉపసెక్షన్ (1) ప్రకారం మరియు జి.ఒ.యం.ఎస్. నెం. 369, తేదీ: 23-03-2003 ప్రకారం నిబంధనలకు అనుసరించి సదరు భూములు హక్కునకు వేలం పాట జరుపబడును. తేదీ: 23-06-2025 (సోమవారం ఆలయం వద్ద)

క్రమ సం.	దేవస్థానం - గ్రామం	ఆర్.యస్. నెం.	విస్తీర్ణం గ్రామం	లీజు వివరం	వేలం పాట సమయం	పాట ధరావత్తు	సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ
1	శ్రీరామేశ్వర & వేణుగోపాలస్వామివారి టెంపుల్ స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం	126	1.12	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 మధ్యాహ్నం గం॥ 2.00	2000	2,00,000
2	శ్రీరామేశ్వర & వేణుగోపాలస్వామివారి టెంపుల్ స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం	29	7.08	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 మధ్యాహ్నం గం॥ 2.00	10000	5,00,000
1	శ్రీరామేశ్వర & వేణుగోపాలస్వామివారి టెంపుల్ స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం	171/1,2	7.56	2024-25 టు 26-28	తేదీ:23-06-2025 మధ్యాహ్నం గం॥ 2.00	10000	5,00,000

ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు ధరావత్తు చెల్లించటంతో పాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ హామీగా ముందుగా చూపి, పాటలో పాల్గొని, ఒక సంవత్సరం నగదు శిస్తు అడ్వాన్స్‌గా చెల్లించవలెను. మిగిలిన వివరములకు కార్యాలయం పని వేళలలో అడిగి తెలుసుకొనవలయును.

ది.10-6-2025
గ్రామం: మంచిలి

కార్యనిర్వహణాధికారి
మంచిలి గ్రూపు దేవాలయములు, మంచిలి

భూములు లీజు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

మంచిలి గ్రూప్ దేవాలయములు - నండూరి వెంకమ్మ గారి సత్రం
మంచిలి గ్రామం మరియు అత్తిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, సెల్: 9963045762

లీజు హక్కు ఇచ్చు నిమిత్తం దేవాదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలం పాట, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయ చట్టం సెక్షన్ (821) ఉపసెక్షన్ (1) ప్రకారం మరియు జి.ఒ.యం.ఎస్. నెం. 369, తేదీ: 23-03-2003 ప్రకారం నిబంధనలకు అనుసరించి సదరు భూములు హక్కునకు వేలం పాట జరుపబడును. తేదీ: 23-06-2025 (సోమవారం ఆలయం వద్ద)

క్రమ సం.	దేవస్థానం - గ్రామం	ఆర్.యస్. నెం.	విస్తీర్ణం గ్రామం	లీజు వివరం	వేలం పాట సమయం	పాట ధరావత్తు	సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ
1	నండూరి వెంకమ్మ గారి సత్రం, మంచిలి	55/2, 57/4	3.84	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 ఉదయం గం॥ 10.00	5000	5,00,000
2	నండూరి వెంకమ్మ గారి సత్రం, మంచిలి	314/4,3 316/2	3.21	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 ఉదయం గం॥ 10.00	5000	5,00,000
3	నండూరి వెంకమ్మ గారి సత్రం, మంచిలి	49	3.58	2024-25 టు 26-27	తేదీ:23-06-2025 ఉదయం గం॥ 10.00	5000	5,00,000

ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు ధరావత్తు చెల్లించటంతో పాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ హామీగా ముందుగా చూపి, పాటలో పాల్గొని, ఒక సంవత్సరం నగదు శిస్తు అడ్వాన్స్‌గా చెల్లించవలెను. మిగిలిన వివరములకు కార్యాలయం పని వేళలలో అడిగి తెలుసుకొనవలయును.

ది.10-6-2025
గ్రామం: మంచిలి

కార్యనిర్వహణాధికారి
మంచిలి గ్రూపు దేవాలయములు, మంచిలి